::: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన ::: (23.11.2020)

01. పల్లవి : పాహి రామప్రభో పాహి రామప్రభో ।
పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో ॥ ॥ పాహి రామప్రభో ॥

02. చరణం : ఇందిరా హృదయారవిందాధి రూఢ ।
సుందరాకార నానంద రామప్రభో ।
ఎందునే చూడ మీ సుందరానందము ।
కందునో కన్నులింపొంద రామప్రభో ॥ ॥ పాహి రామప్రభో ॥

03. చరణం : బృందారకాది బృందార్చిత పదార ।
విందముల సందర్శితానంద రామప్రభో ।
తల్లివి నీవె మా తండ్రివి నీవె ।
మా దాతవు నీవు మా భ్రాత రామప్రభో ॥ ॥ పాహి రామప్రభో ॥

04. చరణం : శ్రీ రామరామేతి శ్రేష్ఠ మంత్రము ।
సారె సారె కును వింతగా చదువు రామప్రభో ।
శ్రీ రామ నీ నామ చింతనామృత పాన ।
సారమే నాదు మది గోరు రామప్రభో ॥ ॥ పాహి రామప్రభో ॥

05. చరణం : కలికి రూపము దాల్చి కలియుగంబున నీవు ।
వెలసితివి భద్రాద్రి నిలయ రామప్రభో ।
అవ్యయుడవైన ఈ అవతారములవలన ।
దివ్యులైనారు మునులయ్య రామప్రభో ॥ ॥ పాహి రామప్రభో ॥

06. చరణం : పాహి శ్రీ రామ నీ పాద పద్మాశ్రయుల ।
పాలింపుమా భద్రశీల రామప్రభో ।
పాహి రామప్రభో పాహి రామప్రభో ।
పాహి భద్రాద్రి వైదేహి రామప్రభో ॥ ॥ పాహి రామప్రభో ॥

- - -